www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం

10 జూన్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రాయగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003





# 30 వరకు రేషన్ పంపిణీ

కలంజ్యోతి, హైదరాబాద్ : రాష్ట్రంలో ఈనెల 30వరకు రేషన్‌బియ్యం పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ మూడు నెలలకు పంపిణీకి సంబంధించిన సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని, అన్ని దుకాణాలు గడువు వరకు తెరచి ఉంటాయని వెల్లడించింది. ఇటీవల ఈనెల 15వరకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందనే ప్రచారం అవాస్తమని ప్రజలు వాటిని నమ్మొద్దని, లబ్ధిదారులందరికీ పంపిణీ జరుగుతుందని తెలిపింది. సందర్బంగా అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లు తాజా షెడ్యూల్‌ను స్పష్టంగా దుకాణాల వద్ద ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించేందుకు డీలర్లు తగిన సమాచార మాధ్యమాల ద్వారా వివరాలు తెలియజేయాలని సూచించింది. ఫీల్డ్‌అధికారులు ఈప్రక్రియ అమలును పర్యవేక్షించి సరైన సమాచారం లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటారని తెలిపింది. పౌరసరఫరాల శాఖ అర్హులైన కుటుంబాలకు సజావు గా, పారదర్శకంగా, సమయానుకూలంగా రేషన్ సరఫరా చేయడానికి కట్టుబడి ఉందని వివరించింది.

# రీ డిజైన్ క్యాబినెట్ నిర్ణయం

పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు

- మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాలతోనే నిర్ణయం
- 40 నిమిషాల పాటు విచారణ
- మంత్రి వర్గ ఆమోదంతోనే మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు
- రుణం కోసమే కాళేశ్వర కార్పొరేషన్
- నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ యోచన



3లో

# 8 గంటలు పాటు విచారణ

ప్రభాకర్ రావుపై సిట్ ప్రశ్నల వర్షం!

జూన్ 11న మరోసారి విచారణకు

ఎస్ఐబీ మాజీ చీఫ్ తో ముగిసిన సిట్ విచారణ






2లో

# ప్రశ్నలు ఇవే!

1. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీరు చెప్పాలనుకుంటున్నారు?
2. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన వెంటనే మీరు విదేశాలకు ఎందుకు వెళ్లిపోయారు?
3. కేసు నమోదు అయిందనే సమాచారం తోనే విదేశాలకు వెళ్లిపోయారా?
4. మీరు రాజీనామా చేసిన రోజు హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారు?
5. ప్రణీత్ రావు మీ ఆదేశాలతోనే హార్డ్ డిస్క్ లు ధ్వంసం చేసినట్లు చెప్పాడు ? మా దగ్గర స్టేట్మెంట్ ఉంది మీరేమంటారు ?
6. స్పెషల్ ఆపరేషన్ టార్గెట్ టీమ్ ను ఎవరు చెపితే ఏర్పాటు చేశారు?
7. ఈ టీమ్ ఏర్పాటు గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఏర్పాటు చేశారా?
8. నాలుగు వేలకు పైగా ఫోన్ లు ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.. ఈ నంబర్లు ఎవరు ఇచ్చారు?
9. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసులు అధికారులందరూ మీ పేరే చెప్తున్నారు?
10. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే హార్డ్ డిస్క్ లు ధ్వంసం చేశారు.. ఇందులో కుట్ర స్పష్టంగా కనిపిస్తుంది కదా?
11. సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోతే హార్డ్ డిస్క్ లను , ఇతర ఆధారాలను ధ్వసం చేయాలని ముందే ప్లాన్ చేశారా?
12. ప్లాన్ ప్రకారమే ఎన్నికల ఫలితాల రోజు రిజైన్ చేసి, ఆధారాలను మాయం చేశారా?
13. . శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి.. అతడితో ఎస్ఐబికి ఏంటి సంబంధం?
14. హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్ లను సైతం ఎందుకు ట్యాప్ చేశారు.. మీకు ఎవరైనా పెద్దలు ఆదేశాలు ఇచ్చారా?
15. ఉప ఎన్నికలు, సాధారణ ఎన్నికలు సమయంలో కేవలం విపక్ష పార్టీల నాయకులు ఫోన్లు ట్యాప్ చేసే టాస్క్ ఫోర్స్ పోలీసులతో డబ్బులు సీజ్ చేశారా?

# 8 గంటలు పాటు విచారణ

## ప్రభాకర్ రావుపై సిట్ ప్రశ్నల వర్షం!




**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు విచారించారు. ప్రభాకర్ రావుపై డీసీపీ విజయ్, ఏసీపీ వెంకటగిరి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ఆయన ముందు ఉంచి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సోమవారం విచారణ ముగియగా.. జూన్ 11న మరోసారి విచారణకు రావాలని ప్రభాకర్ రావుకు సిట్ అధికారులు సూచించారు. విచారణకి ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండాలని చెప్పారు.

**రెండు సెల్ ఫోన్లు, లాప్ టాప్, మ్యాక్ బుక్ తీసుకురావాలి..**

జూన్ 11వ తేదీన.. తాను వాడిన రెండు సెల్ ఫోన్లు తీసుకొని రావాలని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ఆదేశించారు. గత సాధారణ ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల సమయంలో వాడిన సెల్ ఫోన్లు ఇవ్వాలని కోరారు. రెండు సెల్ ఫోన్లతో పాటు ప్రభాకర్ రావు వాడిన లాప్ టాప్, మ్యాక్ బుక్ తీసుకురావాలని చెప్పారు. 8 గంటల పైగా ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. ఇవాళ జరిగిన విచారణలో ప్రణీత్ రావుతో పాటు ఎస్ఐబీ చీఫ్‌గా కార్యకలాపాలపై విచారణ జరిగింది. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ల ధ్వంసంతో పాటు డేటా మాయంపై ప్రశ్నలు కురిపించారు. కొన్ని దశాబ్దాలుగా స్టోర్ చేసిన ఉగ్రవాద, తీవ్రవాద సమాచార మాయంపై ఆరా తీశారు. ప్రణీత్ రావుకి హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేయమని చెప్పిన వారెవరు?, పాత హార్డ్ డిస్క్‌లు తీసి కొత్తవి పెట్టమని చెప్పిన వారు ఎవరు? అంటూ విచారణ ప్రశ్నలు కురిపించారు.

**కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్ పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు.

# నా భర్తను రప్పించండి

## కలెక్టర్ కు వినతిపత్రం

**కలంజ్యోతి, నిర్మల్ :** తన భర్త సౌదీ అరేబియాకు వెళ్లిన అనంతరం యోగక్షేమాలు తెలియటం లేదని, చర్యలను తీసుకోవాలని మంజులాపూర్ కు చెందిన బాధితుని భార్య మంజుల కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా మంజులపూర్ గ్రామానికి చెందిన పన్నాల శ్రీనివాస్(40) గత 16 ఏళ్లకు పైగా సౌదీ అరేబియాలో తోటమాలిగా పనిచేస్తున్నాడు. గత ఏడాది తిరిగి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఆరు నెలలుగా భార్య తన ముగ్గురు ఆడపిల్లలతో కలిసి ఉన్నాడు. యజమాని మళ్ళీ వచ్చి పనిలో చేరవలిసిందిగా కోరడం తో శ్రీనివాస్ మే నెలలో సౌదీ అరేబియాకు వెళ్ళాడు. తోటల సంరక్షణలో పని చేస్తున్న శ్రీనివాస్ క్షేమంగా చేరిన సమాచారం తెలిపాడు. అనంతరం 15 రోజులుగా ఎలాంటి సమాచారం లేక పోగా, యజమానికి కూడా స్పందించడం లేదని ఫిర్యాదు చేసారు. కుటుంబ సభ్యులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి శ్రీనివాస్ తల్లీ, భార్య మంజుల, పిల్లలు తమ భర్తను సౌదీఅరేబియా నుంచి ఇండియా రప్పించవలసిందిగా వినతి పత్రాన్ని ఇచ్చి కోరారు.




# సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం

**ఎంపీడీఓ వై.శశికళ**

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని నిరుపేదలకు సొంతింటి కల 'ఇందిరమ్మ ఇండ్ల'తో సకారం అవుతుందని ఇల్లంతకుంట ఎంపీడీఓ వై.శశికళ అన్నారు. సోమవారం రేపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మాజీ ఎంపీటీసీ కాత సుమలత మల్లేశం, హౌసింగ్ ఏఈ శ్రీజ, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, గూడ బాబు, ఎట్ల ఐలయ్య తో కలసి ముగ్గు పోశారు. లబ్ధిదారులు ఆకుల హ్రీమ మాసం మౌనిక, సొల్లు హర్షిత, యాగండ్ల కతమ్మా, ఎట్ల రవళి, బొల్లం విజయలక్ష్మి, బొడిగే శ్రావణి, మరో 10 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ చేశ్వారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



కలంజ్యోతి
3
మంగళవారం 10.06.2025 General News

# రీ డిజైన్ క్యాబినెట్ నిర్ణయం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే రీడిజైనింగ్ చేసినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు ఆయన్ని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను హరీశ్‌రావు ఆయనకు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపించి వివరణ ఇచ్చారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్ల రీడిజైనింగ్ చేసినట్లు తెలిపారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మార్చినట్లు కమిషన్‌కు వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మార్పు జరిగిందన్నారు. స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగిందని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు చెప్పారన్న హరీశ్‌రావు.. వారి సూచన మేరకే స్థలం మార్చినట్లు తెలిపారు.

**రుణం కోసమే కాళేశ్వర కార్పొరేషన్**




ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు కమిషన్‌కు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు.

**స్వయంగా కేసీఆర్ వెళ్లి అడిగినా..**

కమిషన్ విచారణ ముగిసిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడారు. 'కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. బీజేపీ ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం'అని హరీశ్‌రావు అన్నారు.

## కమిషన్ అడిగిన ప్రశ్నలు ఇవే!

**కమిషన్:** ప్రాజెక్టుల లొకేషన్‌లు మార్చే అధికారం హై పవర్ కమిటీకి అధికారం ఉందా?

**హరీష్‌రావు:** అప్పటి ప్రభుత్వం హై పవర్ కమిటీకి అన్ని అధికారాలు ఇచ్చింది.

**కమిషన్:** కాలేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణం ఏంటి?

**హరీష్‌రావు:** లోన్స్ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.

**కమిషన్:** కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ రీపేమెంట్స్ ఎలా చేయాలనుకున్నారు?

**హరీష్‌రావు:** నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకున్నాము.

**కమిషన్:** కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ జనరేట్ అయిందా? అయితే ఇంత చేశారు?

**హరీష్‌రావు:** కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు డిలే అయింది. అప్పటికే మెదక్‌లో కోకాకోలా కంపెనీ లాంటి సంస్థలు వచ్చాయి.

**కమిషన్:** నిర్మాణ సంస్థలకు సైట్ ఆలస్యంగా ఎందుకు ఇచ్చారు?

**హరీష్‌రావు:** సాధారణంగా అప్పటి పరిస్థితులు ఆధారంగా సైట్స్ కొంత డిలే అవుతాయి.

**కమిషన్:** మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్ గా నీళ్లు ఇవ్వొచ్చు ఎక్స్పర్ట్ కమిటీ చెప్పిందా?.

**హరీష్‌రావు:** డైరెక్ట్‌గా నీళ్లు ఇవ్వడానికి సాధ్యం కాదని ఎక్స్పర్ట్ కమిటీ చెప్పింది.

**కమిషన్:** బ్యారేజీలలో నీళ్లను స్టోరేజ్ చేశారా?

**హరీష్ రావు:** టెక్నికల్ అంశాలు మా దృష్టిలో ఉండవు.

**కమిషన్:** కాళేశ్వరం ద్వారా ఎన్ని నీళ్లలో స్టోరేజీ చేశారు?

**హరీష్ రావు:** రిజర్వాయర్ల ద్వారా 141 టీఎంసీల నీళ్లను స్టోరేజ్ చేశాం.

**కమిషన్:** బ్యారేజీలలో ఫుల్ లెవెల్ ట్యాంక్ వరకు నీళ్లను స్టోర్ చేశారా ?

**హరీష్ రావు:** టెక్నికల్ అంశాలు అధికారులు మాత్రమే చూసుకుంటారు.

**కమిషన్:** బ్యారేజీలలో నీళ్లను నింపమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందా?

**హరీష్ రావు:** బ్యారేజీలలో నీళ్లను నింపమని ఎవరు ఆదేశించలేదు.

# సితార్ విద్వాంసులు గుమ్మడికి ఘనసన్మానం

**కలంజ్యోతి, హనుమకొండ :** హనుమకొండ కు చెందిన ప్రముఖ సాహితీ సంస్థ మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో ప్రముఖ సితార్ విద్వాంసులు గుమ్మడి జనార్ధన్ ను కిషన్ రావు స్మారక అవార్డు తో ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి హనుమకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మీరా సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం ఉమ్మడి లక్ష్మణా చారి సంగీత కార్యక్రమం మహాగణపతి కీర్తనతో ప్రారంభమైంది. అనంతరం పుసిపట్ల సురేష్ వాయిద్యం అందరిని అలరించింది. తబలాపై ప్రకాష్ సహకరించారు. ఇందారం సుష్మిత బృందం శాస్త్రీయ సంగీత కార్యక్రమం ఆహూతులను ఎంతగానో అలరించింది. మృదంగంపై కీర్తి లక్ష్మణ్ , వయొలిన్ పై చిన్ని కృష్ణ, ఘటంపై ఇందారం నాగేశ్వర రావు, గాత్రం చిరంజీవులు ఇందారం శ్రీప్రియ, ఇందారం శ్రీ చరిత సహకరించారు. ఇందారం కిషన్ రావు రచనల గీతాలాపన నరహరి వాణి సతీష్‌కుమార్ , గుమ్మడి జనార్ధన్ గాత్రం ఆకట్టుకుంది. దాస్యం విజయ భాస్కర్ చేతుల మీదుగా గుమ్మడి జనార్ధన్ ను సన్మానించారు. మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు, గిరిజా మనోహర్ బాబు, వనం లక్ష్మీకాంత్ రావు, కిషన్ రావు కుటుంబ సభ్యులు ఇందారం, నాగేశ్వర రావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.





## ఫాదర్ ఏటుకూరి రఫాయేల్

# సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఫాదర్ ఏటుకూరి రఫాయేల్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో ఫాదర్ ఏటుకూరి రఫాయేల్ దినకర్మ కార్యక్రమంలో దొంతి పాల్గొని మాట్లాడారు. తిమ్మారాయిని పహాడ్ లో జన్మించిన ఫాదర్ రఫాయేలు నిత్యం ప్రజాసేవలో జీవించి ఎంతో మంది పేదవారికి తనవంతుగా సాహయ సహకారాలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. మానవ సేవే మాధవ సేవగా భావించి ఎంతగానో కృషి చేసిన ఫాదర్ రఫయేలు గారినీ స్మరించుకుంటూ అలాంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గచ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం

**కలంజ్యోతి, నిర్మల్ :** ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం నిర్మల్ పట్టణం లోని శివాజీ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. శివాజీ సేవాసమితి వ్యవస్థాపకులు మెడిసెమ్మె రాజు, అయ్యన్నగారి భూమయ్య, శంకర్ రావు, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, అంజుకుమార్ రెడ్డి, నూకల నందకుమార్, దిగంబర్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వడ్లకొండ అలివేలు పోశెట్టి, ఎడిపెల్లి నరేందర్, రజిని వైద్య,ఆడెపు సుధాకర్, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని గొర్రె గుండం గ్రామంలోని మాజీ సర్పంచ్ సుంక లచ్చయ్య,తండ్రి పెద్ద నచ్చయ్య , రామన్నపేట లో రాంపెల్లి మల్లయ్య, సిరిమల్ల రమ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ , మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, తాజా మాజీ ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, గొర్రెగుండం ఉపసర్పంచ్ అన్నపు తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు జంబిరాజు, కొండగట్టు మాజీ డైరెక్టర్ లు పోచమ్మల ప్రవీణ్ కుమార్, జున్ను సురేష్, రియాజ్, గడ్డం మల్లారెడ్డి, వరుణ్ రావు, మనోజ్, చాప మహేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ ఎంపీ గోడంనగేష్‌కు తప్పిన ప్రమాదం

**కలంజ్యోతి, నిర్మల్ :** ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌కు పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. వివరాలిలా ఉన్నాయి. ఆదిలాబాద్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐతే కార్యక్రమం ప్రారంభ సమయంలో భారీ ఈదురు గాలులు మొదలయ్యాయి. వేదికపై వెళుతున్న సందర్భంలో టెంట్లు ఊడిపోయి వేదిక కూలిపోయింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనను అక్కడినుంచి తరలించారు.

# సర్కార్ బడుల్లో చేర్పించాలి

### చెన్నారావుపేట మండలంలో జయశంకర్ బడిబాట



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి సరళ కోరారు. మండలంలోని జల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వారి ద్వారా విద్యార్థులు చదువుల్లో, ఆక్టివిటీస్ లో రాణించగలుగుతారన్నారు. ప్రజలు ప్రైవేట్ పాఠశాల ఆకర్షణ గురికాకుండా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపి వారి భవిష్యత్ కు మంచి బంగారు బాటలు వేస్తారన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,యూనిఫాం పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం కల్పిస్తున్నట్టు తెలిపారు. విద్యా సంవత్సరం జల్లి హైస్కూల్ విద్యార్థులు 100 శాతం రిజల్ట్ వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ , ఎంపీడీవో, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడి.. అమ్మఒడి లాంటిది

చెన్నారావుపేట మండలంలోని బోజేర్వులో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల ఆవశ్యకతను గ్రామంలోని పెద్దలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలపై ఉన్న అపోహలు గురించి చర్చించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులపై తల్లిదండ్రులుగా మీరు నమ్మకం ఉంచండి ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులను మండలంలోని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుసుమ సతీష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పెద్దబోయిన ఎల్లయ్య, ఇట్టబోయిన రమేష్, రుద్రారాపు రమేష్, నూకల కృష్ణయాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆ పట్టా భూములు మావే!

- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
- తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్నాం
- అనంతారం గ్రామ రైతులు



**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమిని అటవీ శాఖ అధికారులు వచ్చి ఆ భూములు ప్రభుత్వానివి అని వాటికీ సరిహద్దుల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని మండలంలోని అనంతారం గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం పై తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. రెండు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ భూముల విషయమై ఏప్రిల్ 10 తేదీన అధికారులకు వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు, మండల సర్వయర్ ఇద్దరు సమన్వయంతో కలిసి పట్టా భూములకు, ప్రభుత్వ భూములకు హద్దులు నియమించాలని కోరారు. లేనిపక్షం లో రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు అక్కేం ఎల్లయ్య, చొప్పరి, ఎల్లయ్య, ఆకుల ప్రభాకర్, దారవేణి నరేందర్, గండికోట తిరుపతి,గరిగే మీనయ్య, అక్కేం రాజకుమార్, మల్యాల మల్లేశం, జక్కుల స్వామి, జక్కుల రాములు, అక్కేం మల్లేశం, దాసరి నర్సవ్వ, అక్కేం దేవయ్య, రాగుల రాము, గరిగే హరీష్, మల్యాల పర్శరాములు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం సేకరణ

### పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్రంలో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని, గత ప్రభుత్వంతో పొల్చుకుంటే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ ప్రభుత్వం కొనుగోలు చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ధాన్యం కొనుగోళ్ల పై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలన చివరి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. వానా కాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అయిన ధాన్యం పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. 2023 యాసంగి



సీజన్ లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే మా ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. అదే విదంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతులకు తమ సర్కార్‌రూ. 15,121 కోట్లు చెల్లించామన్నారు. అదే గత యాసంగి సీజన్ లో అప్పటి ప్రభుత్వం 9.81 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం సేకరణ చేసి రూ. 5,982 కోట్లు చెల్లించిందన్నారు. చెల్లింపులలో కూడా బీఆర్ఎస్ హయాంలో యాసంగి సీజన్ లో జూన్ 8 నాటికి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రస్తుత ప్రభుత్వం 9,139 కోట్లు అధికంగా చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా 2023 యాసంగి సీజన్ తో పోల్చుకుంటే అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడిందన్నారు. గత పాలకులు గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం నిరుపయోగంగా మారినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి చేసుకోవడం వ్యవసాయ చరిత్రలోనే చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందన్నారు.



# కొండగట్టులో హత్య

### 8 మంది అరెస్ట్

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని దిగువ కొండగట్టు మెట్ల దారిలో ఉప్పు రమణారెడ్డి(32)ని హత్య చేసి పూడ్చిపెట్టిన 8 మంది నిందితులను అరెస్టు చేశారు . సోమవారం మల్యాల పీఎస్ లో డీఎస్పీ రఘు చందర్ కేసు వివరాలు వెల్లడించారు. పోలీస్ వివరాల ప్రకారం... ఈనెల 2న హెల్దీ ఫంక్షన్ కు మృతుడు వెల్లి గొడవ చేయగా, హత్య చేసినట్లు పేర్కొన్నారు. ఏ1 నుంచి ఏ6 నిందితులు బండి సిద్ధార్థ, చింతల కోటి వినయ్, పస్తం ఈశ్వర్ లు మృతుడుని చంపాలని నిర్ణయించుకొని, అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో ఏ1 బండి సిద్దార్థ, ఏ2 చింతలకోటి వినయ్ లు కొండగట్టు బస్టాండ్ వద్ద ఉండగా, అదే సమయంలో మృతుడు అక్కడికి వచ్చినాడు. తర్వాత వారు ముగ్గురికి గొడవ జరిగినది. అది చూసిన ఏ6 పంజలమధు వెంటనే ఏ3 పస్తం ఈశ్వర్ ఫోన్ చేయగా ఈశ్వర్ అక్కడికి తన పల్సర్ బండి పై వచ్చి మృతునితో మాట్లాడుకుందాం అని చెప్పి తన బండి పై మెట్ల దారి వద్దకు తీసుకొని వెళ్ళినాడు. అక్కడ ఏ1 బండి సిద్ధార్థ, ఏ2 చింతలకోటి వినయ్, ఏ3 పస్తం ఈశ్వర్ లు చేతులతో త్రివంగ కొట్టి కింద పడి వేసి బండరాయితో అతనిని కొట్టి చంపినారు. తర్వాత మృతుల శివ అక్కడేనే ఉంటే మాపై అనుమానం వస్తుందని పస్తం ఈశ్వర్ వెంటనే ఏ4 దాసరి ఆకాష్‌కు, ఏ6 పంచల మధు లకు ఫోన్ చేయగా ఏ4 దాసరి అశోక్, ఏ5 మంచినీళ్ల అజయ్ లను తీసుకుని వచ్చినాడు. ఏ5 పంజాల మధు మట్టి తీసి ఒక పార తీసుకొని వచ్చినాడు. వెంటనే వారందరూ కలిసి అక్కడనే దగ్గర్లోని గల ఉపాధి హామీ పథకం గుంతలో పడవేసి పారా సహాయంతో మత్తితో పూడ్చినారు. పై నేరస్తుల వద్ద నుండి 9 మొబైల్ ఫోన్లను మరియు ఒక పల్సర్ బండిని స్వాధీన పరచుకోవడం జరిగింది. మృతుడి పై పలు కేసులు ఉన్నాయన్నారు.



# రక్తదానం చేసిన యువకుడు

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆరోగ్య హాస్పిటల్ లో రక్తహీనత వ్యాధితో చికిత్స పొందుతున్న జల అనే మహిళలకి రక్తం అవసరం కావడంతో మల్యాల రక్త దాతలు వాట్సప్ గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత బండారి చందన్ కుమార్ స్వచ్ఛందంగా స్పందించి చాలా అరుదుగా దొరికే రక్తం అందించినాడు. ఇట్టి సందర్భంగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదొర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణగౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.






# హాఫిజ్ పేట్ డివిజన్ సమస్యలమయం

### బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ముఖ్యంగా రోడ్లను ఆక్రమించడం వల్ల అంబులెన్స్ మరియు వాహనాలు పోయే పరిస్థితి అక్కడే లేవు మరియు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ చందానగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమయం అయ్యింది అన్ని అన్నారు.ఈ యొక్క సమస్యలను అధికారులుగాని,నాయకులు గాని పట్టించుకోవడం లేదని అన్నారు.ఇకనైనా నాయకులు,అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచైయండి అన్ని అన్నారు.లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రెండు కళ్లు సరిపోవట్లేదు..

'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ నభా నటేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'అదుగో' చిత్రంలో నటించినప్పటికీ అంతగా ఫేమ్ తెచ్చుకోలేక పోయింది. కానీ లవర్ బాయ్ రామ్ పోతినేని నటించిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', 'డార్లింగ్' వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం నిఖిల్ సరసన 'స్వయంభు' మూవీలో నటిస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన అందచందాలతో కుర్రకారుకు అందాల విందును వడ్డిస్తుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పదహారణాల తెలుగు అమ్మాయిలా చీర కట్టుకొని, జడ అల్లుకుని, గాజులు వేసుకుని దర్శనమిచ్చింది. దీంతో ఈ ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు నీ అందం తరించడానికి రెండు కళ్లు సరపోవట్లేదంటూ కామెంట్స్ చేస్తున్నారు.

